అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 179 | 25-09-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



### సాహిల్ తల్లిదండ్రులకు రాహుల్ గాంధీ

## ఫోన్.. అండగా ఉంటానని భరోసా..

ఐఐటీ విద్యార్థి సాహిల్ వాకోడే మృతిపై దర్యాప్తు కొనసాగుతున్న వేళ.. బాధిత కుటుంబ సభ్యులకు ఫోన్ చేశారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. న్యాయం కోసం సాహిల్ తల్లిదండ్రులు చేస్తున్న ప్రయత్నాలకు అన్నివిధాలా తోడుగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.



### యమునా ఎక్స్‌ప్రెస్‌వే బస్సు ప్రమాదం..

## ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు..

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఇవాళ (గురువారం) తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై బస్సు ప్రమాదానికి గురై తొమ్మిది మంది మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని కాశ్మీర్ గేట్ నుంచి ఆగ్రాకు వెళ్తుండగా జేవర్ సమీపంలో చోటుచేసుకుంది. అయితే, ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.



### సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ద్వంద్వ

2 లో..

## వైఖరికి చెంపపెట్టు

దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ జారీ చేసిన తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు సమర్థించింది. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ నేతలు స్వాగతిస్తున్నారు. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందిస్తూ.. 'దానం నాగేందర్ అనర్హతపై సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి చెంపపెట్టు. దానం నాగేందర్ అనర్హతను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.. రాజ్యాంగ పరిరక్షణ గురించి పదే పదే మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రశ్నిస్తోంది'.'రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా "సంవిధాన్ బచావో" అంటూ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్నారు.

### అనర్హత వేటు.. సుప్రీంలో దానం

# నాగేందర్‌కు చుక్కెదురు



దిల్లీ:

**సుప్రీంకోర్టులో దానం నాగేందర్ )కు చుక్కెదురైంది. అనర్హత వేటు విషయంలో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఒక పార్టీ నుంచి గెలిచి.. మరో పార్టీ తరపున పోటీ చేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది.**

ఘర్‌వాపసీ చట్టసభ సభ్యులకు వర్తించదని.. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి ఏమీ లేదని స్పష్టం చేసింది.ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి మరో పార్టీ నుంచి లోక్‌సభకు పోటీచేయకూడదని రాజ్యాంగపరమైన నిషేధమేమీ లేదని దానం నాగేందర్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. దాన్ని ప్రాతిపదికగా తీసుకొని హైకోర్టు తనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించడాన్ని తప్పుబట్టారు. గతంలో ఇలా వేరే పార్టీ నుంచి పోటీచేశారన్న కారణంతో బిహార్‌కు చెందిన మహాచంద్రప్రసాద్‌ను సుప్రీంకోర్టు అనర్హుడిగా ప్రకటించిందన్న ఏకైక కారణాన్ని ప్రాతిపదికగా తీసుకొని స్పీకర్ ఆదేశాలను హైకోర్టు కొట్టేయడం పొరపాటు అని పేర్కొన్నారు. తాజాగా దానం పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసిన నేపథ్యంలో ఖైరతాబాద్ శాసనసభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యం కానుంది.

## దానం నాగేందర్‌పై సుప్రీం తీర్పు రాజ్యాంగ విజయం: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్: దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించడం రాజ్యాంగ విజయమని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భాజపా చేసిన న్యాయపోరాటం వల్లే ఈ విజయం దక్కిందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక చర్యలపై కోర్టులు, క్షేత్రస్థాయిలో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అమలు చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి.. స్వయంగా ఫిరాయింపులను ప్రోత్సహించడం కంచే చేను మేసిన వైనాన్ని తలపించిందని విమర్శించారు. ఇకనైనా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉపఎన్నికకు వెళ్లాలన్నారు.



2



### సీఈసీ జ్ఞానేశ్

## కుమార్‌కు అభిజీత్ దీప్కే అల్టిమేటమ్.. 48 గంటల్లో రాజీనామా చేయకపోతే..

కాక్రోచ్ జనతాపార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై (జజుజ +ఝఅవంస్త్ర ఖబఝితీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత దేశప్రజాస్వామ్యానికి సీఈసీ అతిపెద్ద ముప్పుగా మారారని అన్నారు. తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే 48 గంటల్లోగా ఆయన రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు తెరతీస్తామని అల్టిమేటమ్ జారీ చేశారు.

### ఫిరాయింపు రాజకీయాలకు

## చరమగీతం పాడాలి: బండి సంజయ్



తాజా రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా ఫిరాయింపుల రాజకీయాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలోకి ఫిరాయించడం నైతికతకే మచ్చ అని ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలకు సిగ్గు రాలేదని, ఆయా రామ్, గయా రామ్ సంస్కృతిని ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

2



2

## ఎల్‌పీజీ వినియోగదారులకు ఊరట

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా ఈ ఏడాది మార్చి నుంచి గ్యాస్ సిలిండర్ల రీఫిల్ బుకింగ్‌లపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీంతో పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు గ్యాస్‌ను పొదుపుగా వినియోగించారు.

### ఆ భయంకర సాఫ్ట్‌వేర్‌ని రద్దు

## చేయండి.. ఈసీఐనెట్ యాప్‌పై శశిథరూర్



ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల పేర్లను కలపడం, పాత ఓటర్ల పేర్లను తొలగించడం వంటివి చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మెడ చుట్టూ మరో ఉచ్చు బిగుసుకోనుంది. ఎన్నికల సంఘం సాఫ్ట్‌వేర్ ఈసీఐనెట్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ కోరారు. కాగా.. ఓటరు జాబితాలను ప్రక్షాళించేందుకు ఆ జాబితాకు సంబంధించిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను ఎన్నికల సంఘం నిరుడు ప్రారంభించిన విషయం తెలిసిందే.

2

## మీర్పేట్‌లో బస్సులో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్

హైదరాబాద్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బస్సులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. నాగోల్కు చెందిన శ్రీ మహాలక్ష్మి రియల్ ఎస్టేట్కు చెందిన సుమారు 150 మంది గణేష్ విగ్రహ నిమజ్జనం, దర్శనం కోసం మూడు బస్సుల్లో శ్రీశైలం బయలుదేరారు. రాత్రి సుమారు 2 గంటల సమయంలో గాయత్రి నగర్ సమీపంలోని హెచ్పీ పెట్రోల్ బంక్ వద్ద రెండు బస్సుల్లో డీజిల్ పోస్తుండగా.. ప్రధాన రహదారిపై నిలిపి ఉన్న టూ 15 ౨ 8558 నంబర్ శ్రీ లక్ష్మీ నరసింహ ట్రావెల్స్ బస్సులో కుడివైపు ఇంజిన్ భాగం నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన డ్రైవర్ వెంటనే బస్సు దిగి ప్రయాణికులను అప్రమత్తం చేయడంతో.. అందరూ సురక్షితంగా బయటకు వచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించలేదు.



2

## రైతుల పేరుతో రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్

# ‘ఎన్నికలకు సిద్ధం అవుతా’..

### సుప్రీం తీర్పును గౌరవిస్తున్నానన్న దానం
### న్యాయపోరాటం చట్టపరంగానే చేశానని వెల్లడి
### ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సిద్ధమని ప్రకటన
### ప్రజల ఆశీర్వాదం కోరతానన్న దానం
### ఖైరతాబాద్ ఉప ఎన్నికకు మార్గం సుగమం





ఖైరతాబాద్

మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సంపూర్ణంగా గౌరవిస్తున్నానని తెలిపారు. చట్టపరమైన ప్రక్రియ పట్ల ఉన్న గౌరవంతోనే తాను న్యాయపోరాటం చేశానని చెప్పారు. ఇక తన భవిష్యత్తును ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. “కోర్టు తీర్పు ఇలా వస్తుందని ముందే ఊహించాను. అయితే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం కొంత ఊరట లభిస్తుందని భావించాను. అందుకే చట్టపరంగా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాను” అని దానం నాగేందర్ పేర్కొన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలో తాను సిద్ధంగా ఉన్నట్లు దానం తెలిపారు. ఖైరతాబాద్ ప్రజలతో తనకు దశాబ్దాలుగా అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ వారికి అండగా ఉన్నానని చెప్పారు. రాబోయే ఉప ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి వారి ఆశీర్వాదం కోరతానన్నారు. ప్రజల మద్దతు తనకే ఉంటుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. దీనిపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఆయనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించి ఖైరతాబాద్ సీటు ఖాళీ అయినట్లు పేర్కొంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. నేడు అత్యున్నత న్యాయస్థానం ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. దీంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికకు మార్గం ఏర్పడింది.

## సాహిల్ తల్లిదండ్రులకు రాహుల్ గాంధీ ఫోన్.. అండగా ఉంటానని భరోసా..

ఇంటర్నెట్ డెస్క్:

ఐఐటీ విద్యార్థి సాహిల్ వాకోడే మృతిపై దర్యాప్తు కొనసాగుతున్న వేళ.. బాధిత కుటుంబ సభ్యులకు ఫోన్ చేశారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. న్యాయం కోసం సాహిల్ తల్లిదండ్రులు చేస్తున్న ప్రయత్నాలకు అన్నివిధాలా తోడుగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. సుమారు 17 నిమిషాల పాటు సాగిన ఈ వీడియో కాల్ సంభాషణలో.. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, అవసరమైన మేర సహాయ సహకారాలు అందిస్తానని రాహుల్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్, మహారాష్ట్ర కాంగ్రెస్ నేత శివరాజ్ మోరేలు మహారాష్ట్రలో సాహిల్ తల్లిదండ్రుల వద్ద ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు.. సాహిల్ మృతి ఘటనపై న్యాయం కోరుతూ అతడి తల్లిదండ్రులు నిరసనకు సిద్ధమయ్యారు. తమ కుమారుడు కుల వివక్ష సంబంధిత వ్యాఖ్యలు, వేధింపుల గురించి తమతో చెప్పాడని వారు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను ఐఐటీ బాంబే ఖండించింది. ఎస్సీ, ఎస్టీ సెల్‌కూ ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఈ అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది.

## యమునా ఎక్స్‌ప్రెస్‌వే బస్సు ప్రమాదం.. ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు..

నోయిడా:

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఇవాళ (గురువారం) తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై బస్సు ప్రమాదానికి గురై తొమ్మిది మంది మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని కాశ్మీర్ గేట్ నుంచి ఆగ్రాకు వెళ్తుండగా జేవర్ సమీపంలో చోటుచేసుకుంది. అయితే, ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. డ్రైవర్, కండక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు ఎఫ్ఐఆర్ ద్వారా తెలుస్తోంది.ఎఫ్ఐఆర్ వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున రాజ్ కల్పనా ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రమాదానికి గురైంది. ఈ బస్సు ఢిల్లీలోని కాశ్మీర్ గేట్ నుంచి ఆగ్రాకు వెళ్తోంది. ఈ సమయంలో సుమారు 30 నుంచి 35 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు 33 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత ఏదో కాలిపోతున్న వాసన వస్తోందని డ్రైవర్, కండక్టర్‌కు ప్రయాణికులు తెలిపారు. అయినప్పటికీ వారు వాహనాన్ని వెంటనే ఆపలేదు. కాసేపటికే డ్రైవర్ సీటు సమీపం నుంచి మంటలు రావడం కనిపించిందని ఎఫ్ఐఆర్ ద్వారా తెలుస్తోంది. అయితే, మంటలు వ్యాపించడంతో ప్రయాణికులు కేకలు వేశారు. ‘మీరు చనిపోయినా నాకు పర్వాలేదు, నేను బస్సును ఆపను’ అని వారితో బస్సు డ్రైవర్ చెప్పినట్లు ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. బస్సు మొత్తం పొగ, మంటలు వ్యాపించడంతో పలువురు ప్రయాణికులు లోపల చిక్కుకుపోయారు. మరికొంతమంది బస్సు నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు.అయితే, ప్రమాదానికి ముందు డ్రైవర్, క్లీనర్ ఇద్దరూ బస్సులో సిగరెట్ తాగుతున్నారని ఎఫ్ఐఆర్ ప్రకారం తెలుస్తోంది. బస్సులో పొగ తాగవద్దని వారిని ప్రయాణికులు వారించారు. అయినా డ్రైవర్, కండక్టర్ నవ్వుతూ వారిని నిశ్శబ్దంగా ఉండమని బెదిరించారు. కొద్దిసేపటికే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టడంతో పెను ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి చెంపపెట్టు: హరీశ్ రావు

హైదరాబాద్,

: దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ జారీ చేసిన తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు సమర్థించింది. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ నేతలు స్వాగతిస్తున్నారు. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందిస్తూ.. ‘దానం నాగేందర్ అనర్హతపై సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి చెంపపెట్టు. దానం నాగేందర్ అనర్హతను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.. రాజ్యాంగ పరిరక్షణ గురించి పదే పదే మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రశ్నిస్తోంది’.‘రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా “సంవిధాన్ బచావో” అంటూ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఆ మాటలను ఆచరణలో చూపించాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగంపై రాహుల్ గాంధీకి నిజమైన నిబద్ధత ఉంటే.. కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించిన మిగతా ఎమ్మెల్యేలతో కూడా రాజీనామా చేయించి, ప్రజల తీర్పు కోరాలని ఆయన డిమాండ్ చేయాలి’.‘ఢిల్లీలో రాజ్యాంగ నైతికత గురించి మాట్లాడుతున్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో తమ పార్టీ అనుసరిస్తున్న ఫిరాయింపుల రాజకీయాలపై ఎందుకు మౌనం వహిస్తున్నారు?. “సంవిధాన్ బచావో” అనేది కేవలం రాజకీయ నినాదమా? లేక నిజమైన రాజ్యాంగ నిబద్ధతా? రాహుల్ గాంధీ స్పష్టం చేయాలి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, తిరిగి ప్రజాక్షేత్రంలోకి పంపాలి’ అని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి హరీశ్ రావు స్పష్టం చేశారు.

## ఫిరాయింపు రాజకీయాలకు చరమగీతం పాడాలి: బండి సంజయ్

హైదరాబాద్,

తాజా రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా ఫిరాయింపుల రాజకీయాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలోకి ఫిరాయించడం నైతికతకే మచ్చ అని ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలకు సిగ్గు రాలేదని, ఆయా రామ్, గయా రామ్ సంస్కృతిని ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ వ్యవహారంలో వాస్తవాలను కప్పిపుచ్చి కొన్ని మీడియా సంస్థలు తీర్పును వక్రీకరిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపుల రాజకీయాలను సమర్థిస్తూ ఎవరికి వారే తమ విజయంగా చెప్పుకోవడం వారి అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమని, ఈ తీర్పు ఆ రెండు పార్టీలకు చెంపపెట్టు వంటిదని స్పష్టం చేశారు. ఈ అనైతిక రాజకీయాలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక అనివార్యమని, నైతికతను మంటకలిపిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఆ ఎన్నికల్లో పోటీ చేసే అర్హతే లేదని తేల్చిచెప్పారు. హిందూ బంధువులు, ప్రజలంతా ఏకమై ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న ఈ రెండు పార్టీలను రాజకీయంగా నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీ కూడా ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడకుండా ప్రజలే గట్టి గుణపాఠం చెప్పాలని, ఈ ఎన్నికల ద్వారా అలాంటి బలమైన సంకేతాలను పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎల్‌పీజీ వినియోగదారులకు ఊరట

వాంకిడి (ఆదిలాబాద్):

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా ఈ ఏడాది మార్చి నుంచి గ్యాస్ సిలిండర్ల రీఫిల్ బుకింగ్‌లపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీంతో పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు గ్యాస్‌ను పొదుపుగా వినియోగించారు. ఒక సిలిండర్ బుక్ చేసిన తరువాత మళ్లీ తీసుకోవాలంటే పట్టణ ప్రాంతాల్లో 35, గ్రామీణ ప్రాంతాల వారు 45 రోజులు ఆగేవారు. ప్రస్తుతం గ్యాస్ సరఫరా మెరుగుపడడంతో ఆంక్షలను సడలించారు. 25 రోజులకే సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. దీంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 25 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం కల్పించడంతో గ్యాస్ గోదాముల వద్ద రద్దీ బాగా తగ్గింది. 45 రోజులకు బుకింగ్ చేసుకోవాలని ఆంక్షలు ఉన్నప్పుడు సిలిండర్ రీఫిల్ కోసం గోదాముల వద్ద వినియోగదారులు బారులు తీరేవారు. ప్రస్తుతం మళ్లీ పూర్వపు పరిస్థితులు నెలకొనడంతో వనియోగదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

#### కొత్త కనెక్షన్ల కోసం..

కొత్త గ్యాస్ కనెక్షన్ల మంజూరు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్త గ్యాస్ కనెక్షన్ల జారీపై కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా నిషేధం అమలు చేస్తోంది. గత మార్చి నుంచి ఏజెన్సీలు, కొత్త కనెక్షన్లు ఇవ్వడం లేదు. దీంతో గ్యాస్ కనెక్షన్ ఇప్పటి వరకు లేని వారు, కొత్తగా పెళ్లయిన జంటలు, వేరు కాపురాలు పెట్టిన వారు, జీవనో పాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కొత్త గ్యాస్ కనెక్షన్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఇంధన దిగుమతి సరిగా లేకపోవడంతో కొత్త గ్యాస్ కనెక్షన్ల మంజూరును కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది.ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త కనెక్షన్లు మంజూరు చేస్తే సంక్షోభం మరింత పెరుగుతుందని భావించిన కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. జిల్లాలోని 12 గ్యాస్ ఏజెన్సీల్లో 1,41,212 గృహ అవసర కనెక్షన్లు ఉన్నాయి. ప్రతి నెల 52 వేల సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. కాగజ్‌నగర్‌లోని ఏజెన్సీల్లో 17 వేలు, ఆసిఫాబాద్‌లో 8 వేలు, కౌటాలలో 6 వేలు సరఫరా అవతున్నాయి. కొత్త కనెక్షన్లు జారీ చేస్తే ఎంతో మందికి ప్రయోజనం కలుగుతుంది.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు అభిజీత్ దీప్కే అల్టిమేటమ్.. 48 గంటల్లో రాజీనామా చేయకపోతే..

కాక్రోచ్ జనతాపార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే (ూఎష్ట్రఱయవవ్ ఐఱజూఎవ) చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై (జజుజ +ఝఅవంష్ట్ర ఖబఝతీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత దేశప్రజాస్వామ్యానికి సీఈసీ అతిపెద్ద ముప్పుగా మారారని అన్నారు. తక్షణం రాజీనామా (=వంఱస్త్రఅఫ్ఐశీఅ) చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే 48 గంటల్లోగా ఆయన రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు తెరతీస్తామని అల్టిమేటమ్ జారీ చేశారు. సర్ ప్రక్రియకు సంబంధించి ఇతర ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలను పక్కన పెట్టి సీఈసీ ముందుకెళ్లినట్టు వెలుగులోకి రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓటర్ల తొలగింపు, తిరిగి చేర్చే విధానంపై ఈసీలు సుఖ్‌బీర్ సంధూ, వివేక్ జోషి అభ్యంతరాలను పక్కనపెట్టారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజా పత్రికా సమావేశంలో అభిజీత్ దీప్కే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై మండిపడ్డారు. ఈ ఉదంతాలు ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశంలోనే అతిపెద్ద దేశద్రోహి అని నిరూపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా బాధ్యతలు చేపట్టినప్పటి నాటి నుంచీ దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్లకు పైగా ఓట్లను (మొత్తం ఓటర్లలో సుమారు 12.4% నుండి 14%) రద్దు చేశారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అభిజీత్ దీప్కే అన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో అధికార చీణూ, ప్రతిపక్ష కూటమి మధ్య గెలుపోటముల వ్యత్యాసం కేవలం 2% మాత్రమే ఉందని గుర్తు చేశారు. ఆ తేడాను ప్రభావితం చేయడానికే ఈ స్థాయిలో ఓట్లు తొలగించారా అని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. బీజేపీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవచ్చనే భయంతోనే ప్రాంతీయ శక్తులను బలహీనపరిచేందుకు ఈ వ్యూహం పన్నారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్లో మమత బెనర్జీ నియోజకవర్గాల నుంచి ఓట్లు తొలగించడం ఆమె ఓటమికి కారణమైంది చెప్పారు. సుమారు 1,00,000 ఓట్లు తొలగించటం తమిళనాడు ఎం.కె. స్టాలిన్ ఓటమికి దారితీసిందని అన్నారు. ఢిల్లీలో కూడా ఇదే జరిగిందని చెప్పారు. ప్రతిపక్ష నేతలను దెబ్బతీసేలా ఓట్ల తొలగింపులు జరుగుతుంటే, దానిని స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నికలు అని ఎలా అంటారని అభిజీత్ దీప్కే ప్రశ్నించారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా విషయంలో తాము వెనక్కు తగ్గేదే లేదని తేల్చి చెప్పారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ‘కృత్రిమ’ బొగ్గు కొరత

### కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సంచలన ఆరోపణలు
### దామరచర్లలోని థర్మల్ ప్లాంట్‌ను పరిశీలించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి బృందం
### ప్లాంట్ వద్ద ఉద్రిక్తత, మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

తెలంగాణలో మళ్లీ విద్యుత్ కష్టాలు పునరావృతమవుతున్నాయని, ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగానే కృత్రిమ కొరతను సృష్టిస్తోందని బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ల పిలుపు మేరకు గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలోని ప్రతినిధి బృందం సందర్శించింది.?ఈ పరిశీలన సందర్భంగా ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ప్లేకార్డులు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ప్లాంట్‌లోకి వెళ్లిన బృందం విద్యుత్ ఉత్పత్తి, సరఫరా తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడ నెలకొన్న వాస్తవ పరిస్థితులపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించింది.

#### ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తున్నారు...

?సందర్శన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బొగ్గు కొరత లేకపోయినా, తెలంగాణలో లభ్యమయ్యే బొగ్గును కాంగ్రెస్ ప్రభుత్వం పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలకు విక్రయిస్తూ ఇక్కడ కృత్రిమ కొరతను సృష్టిస్తోందని ఆరోపించారు.?గ్రేడ్ 9 (జి9) బొగ్గు తెలంగాణలో దొరకదని, లేని బొగ్గుతో ప్లాంట్ ఎలా నడిపిస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో వ్యాఖ్యానించడంపై జగదీశ్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థే స్వయంగా జి9 బొగ్గును సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతోనే ఆనాడు యాదాద్రి ప్లాంట్ నిర్మాణం, నిర్వహణ కోసం ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్లాంట్ ఇంజనీర్లు స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. ఈ ప్లాంట్‌లో కేవలం జి9 మాత్రమే కాకుండా, జి7 నుండి జి13 వరకు వివిధ రకాల బొగ్గును ఉపయోగించే ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. ఉద్దేశపూర్వకంగానే యాదాద్రి పవర్ ప్లాంట్‌ను మూసివేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆయన మండిపడ్డారు.

#### ?కేవలం 4 రోజులకు సరిపడా నిల్వలే..



?సింగరేణి నుంచి జి9 బొగ్గు సరఫరాను ఉన్నపళంగా నిలిపివేయడం వల్లే ప్రస్తుతం ఈ క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని అధికారులు తమకు వివరించారని జగదీశ్ రెడ్డి వెల్లడించారు. నిబంధనల ప్రకారం ప్లాంట్‌లో నిరంతరం 15 నుండి 20 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 4 రోజులకు సరిపడా నిల్వలు మాత్రమే అందుబాటులో ఉండటం పట్ల ప్లాంట్ ఇంజనీర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి కేవలం 6,700 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని బీఆర్ఎస్ పాలనలో 21,500 మెగావాట్లకు పెంచాం. రాష్ట్ర ప్రజలకు, పరిశ్రమలకు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చే పూర్తి సామర్థ్యం వ్యవస్థకు ఉంది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం, అక్రమాల కారణంగా విద్యుత్ ఉత్పత్తి మందగించింది” అని జగదీశ్ రెడ్డి ఆరోపించారు.?రాష్ట్రంలో మళ్లీ ఇళ్లకు పవర్ కట్స్, పరిశ్రమలకు జనరేటర్లు, చివరకు రైతులకు కూడా డిజెల్ జనరేటర్లు వాడాల్సిన దుస్థితికి కాంగ్రెస్ పాలన తీసుకువచ్చిందని దుయ్యబట్టారు. ఈ వ్యవహారంలో 40 లక్షల టన్నుల బొగ్గు స్కామ్ కోణం దాగి ఉందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను త్వరలోనే ఆధారాలతో సహా ప్రజాక్షేత్రంలో ఎండగడతామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో అడుగడుగునా అక్రమాలు, కుంభకోణాలు కనిపిస్తున్నాయని, ప్రభుత్వం చేస్తున్న ప్రతీ కుట్రనూ ప్రజల ముందుకు తీసుకువచ్చి నిజాలను కక్కిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే లు రవీంద్ర కుమార్, భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు అండగా నిలబడే దమ్మున్న యూనియన్ టి జె ఎఫ్ దే

## వచ్చే నెల మొదటి వారంలో ఖమ్మం డివిజన్ మహాసభలు

### టీజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా టీజెఎఫ్ అండగా ఉంటుందని, జర్నలిస్టుల కోసం నిలబడి కలబడే దమ్మున్న జర్నలిస్ట్ యూనియన్ టీజెఎఫ్ దే అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) నగర కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రెస్ క్లబ్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చిర్రా రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన చరిత్ర తమ యూనియన్ దేనని , కష్టాల్లో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడంతో పాటు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్టులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు.




అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల కోసం రాజీ లేని పోరాటాలు చేసిన ఘనత తమదే అన్నారు. వచ్చే నెల మొదటి వారంలో టి జె ఎఫ్ ఖమ్మం డివిజన్ మహాసభలు ఖమ్మంలో నిర్వహిస్తున్నామని, ఈ సభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టు మిత్రులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ యూనియన్ నుంచి వి5 బ్యూరో ఇన్చార్జ్ కెవి, విజన్ ఆంధ్ర బ్యూరో ఇన్చార్జ్ రామకృష్ణ,అశోక్, నాగేశ్వరరావు తదితరులు టీజేఎఫ్ యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, అక్రిడేషన్ కమిటీ సభ్యులు నాగరాజు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు య లమందల జగదీష్, కరీష అశోక్,ఫోటోగ్రాఫర్ రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు పి. పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు, పులి శ్రీను,రేపాక యాదగిరి, హుస్సేన్, సహాయ కార్యదర్శులు బోనగిరి యాదగిరి ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రవీందర్, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, మాధవి, కిరణ్మయి, శ్రీదేవి, నాగలక్ష్మి, సీనియర్ నాయకులు ఉత్కంఠం శ్రీను, సాయి కళ్యాణ్, ఎన్ టి వి సాయి, గౌరీ శంకర్, గోవింద్, నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు, రవి,లింగయ్య, నరసింహ రావు, భద్రం, రాంబాబు, లక్ష్మణ్, వెంకన్న పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి ఎమ్మెల్యే సన్మానం



**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

మల్దకల్ మండలం నీలిపల్లి గ్రామానికి చెందిన ఎ. సుభాకర్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వైద్య విద్య పూర్తిచేసి గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గద్వాల తిమ్మప్ప, ఎలీషా, యువ నాయకులు చిట్టెం పురుషోత్తం రెడ్డి, ప్రవీణ్ ఆనంద్ రావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్సకు రూ.6.50 లక్షల అందజేత

### గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ





**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన మొత్తం రూ.6.50 లక్షల విలువైన గాజ లెటర్లను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్దకల్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన గౌని లక్ష్మి రెడ్డి, నల్లా రెడ్డి కుమారుడు, వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.4 లక్షల గాజ లెటర్‌ను కుటుంబ సభ్యులకు అందజేశారు.అలాగే గద్వాల మండలం పూడూర్ గ్రామానికి చెందిన ఉమాదేవి, గట్టం వీరేష్ కుటుంబానికి మెరుగైన వైద్య చికిత్స కోసం మంజూరైన రూ.2.50 లక్షల గాజ లెటర్‌ను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో నాయకులు మాజీ ఎంపీటీసీ నరేంద్ర రెడ్డి,జీవన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక.

### వేలం పాటలో గణపతి లడ్డు దక్కించుకున్న ముస్లిం యువకుడు.

జగిత్యాల, సెప్టెంబర్ 24 (అక్షర కలం) జగిత్యాల పట్టణంలోని గోవిందు పల్లె టీం సెవెన్ యూత్ గణేష్ మండపం మతసామరస్యానికి వేదికయింది. పది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణపతి చేతిలోని లడ్డును గురువారం మంటప నిర్వాహకులు వేలంవేయగా రూ. 70 వేలకు వేలం పాట పాడి ఒక ముస్లిం యువకుడు గణపతి లడ్డును



దక్కించుకొని మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాడు. గణేష్ నగర్ కు చెందిన ప్రముఖ గాయకుడు ఎం.డి అభి కుమారుడు మహమ్మద్ ఇషాన్ బాల్యం నుండే వినాయక చవితి నవరాత్రులను తన స్నేహితులతో కలిసి ఘనంగా నిర్వహిస్తుండేవాడు. ముస్లిం మతస్తుడు అయినప్పటికీ కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో గణేష్ నవరాత్రుల సమయంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడమే కాకుండా ఉపవాస దీక్షను కూడా చేపడుతుండేవాడు. ఈ ఏడు తన మిత్రులతో కలిసి గణేష్ ఉత్సవాలు నిర్వహించడమే కాకుండా వేలం పాటలో గణేష్ లడ్డూను రూ. 70 వేలకు దక్కించుకోవడం పట్ల ఇషాన్ ను పలువురు అభినందించారు. కులం, మతం పేర్లతో వైశమ్యాలు చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో కులమేదైనా, మతమేదైనా మనమంతా భారతీయులం అనే భావనతో పాటు తన మతాన్ని ఆచరించడంతోపాటు ఇతర మతాలను కూడా గౌరవిస్తాము అనే సందేశాన్ని మహమ్మద్ ఇషాన్ సమాజానికి అందించాడని ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సెరికల్చర్ వైపు రైతులు మళ్లాలి :

**నారాయణపేట, సెప్టెంబర్,25, అక్షర కలం;**



నారాయణపేట: వాతావరణ మార్పులు, వర్షాభావం, నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని వరి సాగుకు ప్రత్యామ్నాయంగా రైతులు సెరికల్చర్ (పట్టుపురుగుల పెంపకం) వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. గురువారం గుండుమల్ మండల కేంద్రంలోని రైతువేదికలో పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మల్బరీ సాగు ప్రోత్సాహకాలు, పట్టు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొడంగల్, కోస్గి, గుండుమల్ ప్రాంతాల్లో గతంలో రైతులు మల్బరీ, టస్సర్ సాగుతో మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. అనుకూల వాతావరణం, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో మల్బరీ తోటలను తిరిగి అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలు, డ్రిప్ సదుపాయం, మల్బరీ మొక్కలు, ఇతర సామగ్రిని రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే సుమారు 100 మంది రైతులు సెరికల్చర్ సాగుపై ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. కోస్గి ప్రాంతంలో రీలింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే మార్కెట్ అవకాశాలు మెరుగుపడతాయని, అహింసా పట్టుకు ప్రత్యేక డిమాండ్ ఉందని పేర్కొన్నారు.

# ఫామ్ హౌస్ వద్ద పసుపు నీళ్లతో శుద్ధి చేయడంపై మాజీ ముఖ్యమంత్రి ఎందుకు స్పందించాడు..?

### ధర్మారం ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతాం..

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**జగిత్యాల / ధర్మారం సెప్టెంబర్ 24 (అక్షర కలం)**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ తో పాటు హరీష్ రావు, కేటీఆర్ లతో పాటు బీఆర్ఎస్ నాయకుల ఆధీనంలో ఉన్న ఫామ్ హౌస్ ల్లో ప్రభుత్వ భూములు ఉన్నట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటారా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ



మంత్రి కొప్పుల ఈశ్వర్ కు సవాళ్లు విసిరారు. ధర్మారం మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పదేళ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్ వంటి బీఆర్ఎస్ నాయకుల వద్ద ప్రభుత్వ భూమి ఉన్నట్లు సాక్ష్యాధారాలతో నిరూపించి చట్ట ప్రకారం స్వాధీనం చేసుకుంటామని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ నాయకుల వద్ద ప్రభుత్వ భూమి ఉన్నట్లు నిరూపిస్తే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటావా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి దళితులు అంటే చిన్న చూపు అని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద దళితులు ధర్నా చేస్తే పసుపు నీళ్లతో శుద్ధి చేసిన సంఘటనపై నేటి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎందుకు స్పందించడం లేదని మంత్రి ప్రశ్నించారు. దళితులు ధర్నా చేసిన ప్రదేశాన్ని శుద్ధి చేయడం పై బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు కేసిఆర్ క్షమాపణ చెప్పే విధంగా ఒత్తిడి తీసుకురావాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2013 తర్వాత రాష్ట్రంలో దళితులపై జరిగిన దాడులు నమోదైన కేసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏనాడు సమీక్ష సమావేశం నిర్వహించలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా పాలన లో రెండు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ హై లెవెల్ సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమీక్ష నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. దళితులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో ఇదే నిదర్శనం మంత్రి అన్నారు.

# పాలమూరు ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయం

### వారి ఆశయాల సాధనకు కృషి చేస్తాం:

### ప్రభుత్వ సలహాదారు ఏపి జితేందర్ రెడ్డి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 24, అక్షర కలం:**

పాలమూరు ప్రాంత హక్కులు, అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా సాగించిన ఉద్యమాల్లో పాలమూరు ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమని ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపి జితేందర్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలో ఉన్న పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలమూరు ప్రాంత ప్రజల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమకారులు చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన




ఉద్యమంలో పాలమూరు ప్రాంతానికి చెందిన అనేక మంది ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. వారి పోరాట స్ఫూర్తి, త్యాగాలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. పాలమూరు ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని చెప్పారు. సాగునీరు, ఉపాధి, విద్య, వైద్యం, క్రీడలు తదితర రంగాల్లో ప్రాంతానికి మరింత ప్రాధాన్యత దక్కేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారుల ఆశయాలను గౌరవిస్తూ పాలమూరు సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారికి తగిన గుర్తింపు, గౌరవం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఏపి జితేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు పాలమూరు ఉద్యమకారులను ఆత్మీయంగా కలుసుకుని వారి ఉద్యమ అనుభవాలు, జ్ఞాపకాలను అడిగి తెలుసుకున్నారు. పాలమూరు ప్రాంత భవిష్యత్ అభివృద్ధిపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీనివాస్, రిజిస్ట్రార్ రమేష్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి, పిడమర్తి రవి, సతీష్, చంద్ర నాయక్, అన్వర్ పాషా, రహీమ్‌తో పాటు పలువురు పాలమూరు ఉద్యమకారులు, ఉద్యమ నేతలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణపయ్య సేవలో భక్తిభావం

### మండపాల్లో ఆధ్యాత్మిక సందడి.. భక్తులకు అన్నప్రసాద వితరణ

### భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ఘన వీడ్కోలు

**మహమ్మదాబాద్, సెప్టెంబరు 24, అక్షర కలం:**

మండలవ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగాయి. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలు గణనాథుడి నామస్మరణతో మార్మోగాయి. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉండ్రాళ్ల పాయసం తదితర నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మణికమ్మ, మాజీ సర్పంచ్ పి.వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని



స్వీకరించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడి కృపతో గ్రామ ప్రజలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.

భక్తిశ్రద్ధలతో గణపయ్యకు ఘన వీడ్కోలు

గాధిర్యాల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు గణనాథుడికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి భక్తిశ్రద్ధల నడుమ గణపతి శోభాయాత్రను వైభవంగా నిర్వహించి స్వామివారికి ఘన వీడ్కోలు పలికారు. మంగళవాయిద్యాలు, గణపతి నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. యువత ఉత్సాహంగా పాల్గొనగా, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొన్నారు. గణపయ్యకు లడ్డూను సమర్పించిన బద్దుల ఈశ్వరయ్యను, వేలంపాటలో లడ్డూను దక్కించుకున్న పారుపల్లి నరసింహులును అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన యువజన సంఘం సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి.చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ బి.రామకృష్ణ, పి.నరసింహులు, బి.ఈశ్వరయ్య, టి.రాములు, ఎన్.గోపాల్, బచనోళ్ల కృష్ణయ్యతో పాటు యువజన సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గుండుమల్ స్కూళ్లలో మౌలిక వసతులపై కలెక్టర్ దృష్టి ;

**నారాయణపేట, సెప్టెంబర్,25, అక్షర కలం;**

నారాయణపేట, సెప్టెంబర్ 24: గుండుమల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించి, బాలికల వద్ద రుచి, మెనూ ప్రకారం అందింపు గురించి అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ శిక్షణ, డ్రాయింగ్, ఫిజిక్స్‌తో పాటు ఇతర సబ్జెక్టుల బోధనపై విద్యార్థులను ప్రశ్నించారు. ప్రహరీ గోడ కూలిపోవడంతో పశువులు ఆవరణలోకి వస్తున్నాయని ప్రధానోపాధ్యాయుడు ఫిర్యాదు చేయగా, గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ విద్యార్థులతో మాట్లాడి, భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణలో తొలగిన మరుగుదొడ్ల స్థానంలో కొత్తవి నిర్మించాలని ఉపాధ్యాయులు కోరగా, రెండు రోజుల్లో పంచాయతీరాజ్ ఈఈని పంపి పరిశీలింపజేస్తామని, నిధులు మంజూరు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఊగిసలాటలో చమురు ధరలు

**పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ ఇరాన్ కీలక ప్రతిపాదన చేసింది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే ఏడు రోజుల్లో హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని తెలిపింది. ఈ విషయాన్ని ఓ సీనియర్ ఇరాన్ అధికారి వెల్లడించినట్లు రాయిటర్స్ తెలిపింది. మధ్యవర్తుల ద్వారా ఈ ప్రతిపాదనను అమెరికాకు చేరవేసినట్లు సమాచారం.అమెరికాతో చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు ఈ ప్రతిపాదనతో సంకేతాలు ఇచ్చింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా న్యూయార్క్‌లో మధ్యవర్తి దేశాలతో ఈ అంశంపై చర్చించాలని టెహ్రాన్ భావిస్తోంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య భేటీ ఉండబోదని ఇరాన్ అధికారి తెలిపారు. అయితే అమెరికా నిబద్ధత చూపితే ఒప్పందం దిశగా వెళ్లే అవకాశం ఉందన్నారు.హర్మూజ్ జలసంధికి సంబంధించిన సైనిక చర్యలను అమెరికా నిలిపివేయాలని ఇరాన్ కోరుతోంది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, ఇరాన్ పోర్టులపై ఆంక్షలు ఎత్తివేస్తే జలసంధిని తిరిగి తెరిచి చర్చలను కొనసాగిస్తామని టెహ్రాన్ చెబుతోంది. పోర్టులపై ఆంక్షలు ఇరాన్ ముడిచమురు ఎగుమతులు, సముద్ర రవాణాపై ప్రభావం చూపుతున్నాయి. చర్చలను పునరుద్ధరించేందుకు ఇరాన్ గతంలో ఏడు షరతులను కూడా వెల్లడించింది.హర్మూజ్ జలసంధి త్వరలో తెరుచుకునే అవకాశం ఉందన్న వార్తలతో అంతర్జాతీయ చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ చమురు ధర 99 డాలర్ల దిగువకు పడిపోయింది.**

బ్రెంట్ క్రూడ్ ధర సెషన్ గరిష్ఠ స్థాయి నుంచి 3.5 శాతానికి పైగా తగ్గగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 2.25 శాతం పడిపోయింది. హర్మూజ్ ద్వారా ముడిచమురు సరఫరాలో అంతరాయాలపై ఆందోళనలు తగ్గడంతో ధరలు దిగివచ్చాయి. మురు సరఫరా వ్యవస్థలో తలెత్తిన కీలక పరిణామాలు మరియు మౌలిక వసతులు నరుద్ధరించబడటమే ఈ లభ్యతకు, ఫలితంగా ధరల తగ్గుదలకు ముఖ్య కారణాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి దారులలో ???న సౌదీ అరేబియా తమ 'ఈస్ట్ వెస్ట్ ఆయిల్ పైప్‌లైన్' ద్వారా సరఫరాలను తిరిగి ప్రారంభించడం మార్కెట్లో సానుకూల వాతావరణాన్ని నింపింది. దీనికితోడు గత కొంతకాలంగా అంతరాయం ఏర్పడిన ఎర్ర సముద్రపు సరుకు రవాణా మార్గాల ద్వారా చమురు ఎగుమతులు మళ్లీ పునరుద్ధరించబడటం అంతర్జాతీయంగా చమురు కొరత భయాలను తొలగించింది. సరఫరా మార్గాలు సజావుగా మారడంతో క్రూడాయిల్ లభ్యత పెరిగి, అంతర్జాతీయ బెంచ్ మార్క్ లైన బ్రెంట్ మరియు డబ్ల్యూటీఐ ధరలు గణనీయంగా దిగిరావడానికి మార్గం సుగమమైంది.వారం రోజుల క్రితం మధ్యప్రాచ్యంలో క్షీణిస్తున్న భద్రతా పరిస్థితులు ,సరికొత్త పరిణామాలతో అమెరికా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఖతార్ మధ్యవర్తిత్వంతో అమెరికాతో యుద్ధాన్ని ముగించేందుకు తాము ఏడు ప్రధాన షరతులను ప్రతిపాదించినట్లు ఇరాన్ ప్రకటించింది. యుద్ధం పూర్తిగా నిలిచిపోవాలని, ఫ్రీజ్ చేసిన ఇరాన్ నిధులను విడుదల చేయాలని, అలాగే ఇరాన్ ఓడరేవులపై అమెరికా అమలు చేస్తున్న నావికా దిగ్బంధాన్ని ఎత్తివేయాలని టెహ్రాన్ డిమాండ్ చేస్తోంది. మరోవైపు, తాము సరికొత్త యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించామని, వాషింగ్టన్ కనుక పూర్తి స్థాయి యుద్ధానికే మొగ్గుచూపితే తాము సిద్ధమేనని ఇరాన్ హెచ్చరించింది.ఈ ఉద్రిక్తతల నీడలోనే యెమెన్‌లోని ఇరాన్ మద్దతుగల



హూతీ రెబెల్స్ సౌదీ అరేబియాపై దాడులను తీవ్రతరం చేశారు. రాజధాని రియాద్‌లోని అత్యంత సున్నితమైన ప్రాంతాలతో పాటు యాన్బు లోని ప్రముఖ అరామ్‌కో చమురు నిల్వలపై బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు నిర్వహించినట్లు హూతీలు ప్రకటించారు. అయితే, ఈ దాడులను సౌదీ నేతృత్వంలోని కూటమి బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా క్షిపణులను గాలిలోనే ధ్వంసం చేశామని సౌదీ స్పష్టం చేసింది. పౌరులు, పౌరసౌకర్యాలపై హూతీలు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించిన కూటమి, తగిన రీతిలో బదులిచ్చే హక్కు తమకు ఉందని హెచ్చరించింది.ఈ ప్రాంతంలో క్షీణిస్తున్న భద్రతా పరిస్థితుల కారణంగా, మధ్యప్రాచ్యంలోని తొమ్మిది దేశాలలో ఉన్న అమెరికన్ పౌరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గగనతల మూసివేతలు, విమానాల రాకపోకలు ఆగిపోయే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని యూఎస్ విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు, సౌదీ అరేబియాను ఈ ప్రాంతీయ యుద్ధంలోకి అనవసరంగా లాగకూడదని టర్కీ అంటోంది. ఇటీవలే కుదిరిన మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్ నిబంధనల ప్రకారం సౌదీకి అవసరమైన సైనిక సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామని టర్కీ అంటోంది.మరో వైపు ట్రంప్ తన వారాంతాన్ని అత్యవసరంగా ముగించుకుని క్యాంపు డేవిడ్ కు చేరుకున్నారు. ఈ పరిణామాల మధ్యే దౌత్యపరమైన మంతనాలు కూడా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్ మినిస్టర్ మొహ్సిన్ నఖ్వీ టెహ్రాన్ వెళ్లనున్నారు. అయితే అమెరికా ప్రతిపాదనలకు సంబంధించిన ఎలాంటి అధికారిక సమాచారాన్ని ఆయన మోసుకొని రావడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఏది ఏమైనప్పటికీ, హూతీల క్షిపణి దాడులు, ఇరాన్-అమెరికా మధ్య నడుస్తున్న మాటల యుద్ధం, గ్లోబల్ షిప్పింగ్ రూట్లపై పెరుగుతున్న నీడలు మిడిల్ ఈస్ట్‌ను మరోసారి అత్యంత ప్రమాదకర అంచున నిలబెట్టాయి.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని ప్రధాని మోదీ రాజీనామా చేయాలి

**ఎన్నికల సంఘంపై వస్తున్న ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలి**

**ఓటు హక్కు విషయంలో పారదర్శకత అవసరం..పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24:**

దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం ప్రకటనలో దేశ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్న వేళ ఈ పరిస్థితికి బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని,



ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు, ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల అర్హతలకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం నరేంద్ర మోదీకి జవాబుదారీనా లేక రాజ్యాంగానికి, దేశ ప్రజలకు జవాబుదారీనా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటర్ల జాబితాలో మార్పులు, పేర్ల తొలగింపు వంటి అంశాలపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కును కాపాడటం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే అని, కోట్లాది మంది ఓటర్లకు సంబంధించిన ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం నిలిచేలా ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కోరారు. ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు మౌనం సమాధానం కాదని, ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

## 23 డిమాండ్లు సాధించడం చారిత్రాత్మకం

**కార్మికులను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారం చేయడం తగదు**

**దసరా పండుగ లోపే కార్మికులకు లాభాల్లో వాటా**

**ఎస్సిడబ్ల్యూయు (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డు సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య**

**మందమర్రి, సెప్టెంబర్ 24 అక్షర కలం:**

గత నెల 27న హైదరాబాద్ లో సింగరేణి కార్మికుల సమ్మె నోటీసులో ఉన్న డిమాండ్లపై రీజినల్ లేబర్ కమిషనర్ (ఆర్ఎల్సి) సమక్షంలో యాజమాన్యంతో జరిగిన చర్చల్లో 32 సమ్మె డిమాండ్లకు గాను 23 డిమాండ్లు సాధించడం చారిత్రాత్మక ఒప్పందమని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డు సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. గురువారం ఏరియాలోని కేకే -5 గనిలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పెర్క్స్ పై ఐటి రియంబర్స్మెంట్ సమస్య, కోల్ ఇండియాలో అమలు అవుతున్నా సింగరేణిలో అమలుకు నోచుకోలేదని, గత ప్రభుత్వ




అనుకూల సంఘం వైఫల్యంతో కాలయాపన జరిగిందని, ఈ చర్చల్లో దీనిని సాధించుకోవడం గొప్ప విజయమని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేని గత సర్కార్ సంఘం టిబిజికెఎస్ దీనిని ద్రోహపూరిత ఒప్పందం అనడం వారి మూర్ఖత్వానికి నిదర్శనమని, వారు సాధించలేనిది ఏఐటియుసి ఎర్రజెండా సంఘం సాధించిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం సింగరేణికి వచ్చిన లాభాల్లో కార్మికులకు లాభాల వాటాను అతి త్వరలో ప్రకటించి, దసరా పండుగ వరకు ఇప్పించేలా ఒప్పందం చేసుకున్నామని, మిగతా డిమాండ్లు ఉత్తర్వుల రూపంలో ఇచ్చేలా ఒప్పందాలు జరిగాయని వివరించారు. ఒకపక్క కార్మికులు మంచి ఒప్పందం అని హర్షిస్తుంటే కొన్ని సంఘాలు కార్మికులను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి వేజ్ బోర్డు కమిటీని ఏర్పాటు చేయకుండా, 50 శాతం ఓటింగ్ ఉన్న యూనియన్లతో కమిషన్ ఏర్పాటు చేస్తామనడం దుర్మార్గమని, కార్మిక హక్కులను కాలరాసే కుట్ర అని విమర్శించారు. దీపావళి బోనస్ గత సంవత్సరం కంటే మెరుగ్గా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గత పాలకుల హయాంలో ఒక్క నూతన బొగ్గు గని రాలేదని, గుర్తింపు సంఘం ఏఐటియుసి పోరాటాల ఫలితంగా తాడిచర్ల ఓపెన్ కాస్ట్, మణుగూరు డీప్ సైడ్ ఓపెన్ కాస్ట్ గనులు వచ్చాయని, టెండర్ ప్రక్రియ ద్వారా శ్రావణపల్లి ఓసి, సత్తుపల్లి ఓసి లు సైతం అతి త్వరలో సింగరేణికే దక్కనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు మాట్లాడుతూ, ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల వివరాలు, సాధించిన సమస్యలను కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేశం, స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ, గని నాయకులు ప్రేమ్ లాల్, రాంబాబు, సట్ల కొండయ్య, భగవాన్ రెడ్డి, హేమచందు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్ సింగ్, జువాజీ శ్రీనివాస్, సివిల్ పిట్ కార్యదర్శి కలవల శ్రీనివాస్, సేఫ్టీ కమిటీ, మైన్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24:**

ఖరీఫ్ సీజన్ లో జిల్లాలోని రైతులకు ధాన్యం కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని సుమారు 1 లక్ష 80 వేల మంది రైతులకు సంబంధించి రైతు నమోదు, డిజిటల్ క్రాప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, రైతు నమోదు ప్రక్రియను క్లస్టర్ల వారీగా చేపట్టాలని తెలిపారు. ఈ అంశాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా రైతుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక వసతులు, గన్నీ సంచులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ముందుగానే నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు



చేసి, రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం, ధాన్యం సేకరణ, నిల్వలు, మిల్లులకు తరలింపు తదితర అంశాలను సమన్వయం చేయాలని, రైతులకు ధాన్యం నాణ్యత, తేమ శాతం, ప్రమాణాలు, నిబంధనలు, కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం విక్రయానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, ధాన్యం రాక, నిల్వ, రవాణా తదితర ప్రక్రియలను సంబంధిత శాఖలతో సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని, ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్, బస్తాల తరలింపు తదితర పనులకు అవసరమైన హమాలీలు, కార్మికుల లభ్యతను నిర్ధారించి, కార్మికుల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24:**

ఓటరు జాబితా సమగ్ర సవరణ - 2026 లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాలను భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి ప్రక్రియ త్వరగా పూర్తి చేసేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ



లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు, మరణించిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లను నిబంధనల ప్రకారం గుర్తించి అవసరమైన సవరణలు చేపట్టాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించి, అభ్యంతరాలు, సవరణలు ఉంటే నిర్ణీత గడువులో సంబంధిత ఎన్నికల అధికారులకు తెలియజేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం సవరించిన కార్యాచరణను రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టిలో ఉంచుకుని నిర్ణీత గడువులోగా ప్రక్రియను వేగవంతంగా, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ నమోదు తదితర అంశాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పార్టీల తరఫున బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ స్థాయి అధికారుల సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందుబాటులో వసతి గృహ ఏర్పాటు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24:**

విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా విద్యార్థుల సౌకర్యార్థం షెడ్యూల్ కులముల సంక్షేమ వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, మండల తహశీల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, డిసిసి



ప్రతినిధి రఘునాథ్, చెన్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తివారి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, షెడ్యూల్ కులముల విద్యార్థుల సంక్షేమం దిశగా 1 కోటి 81 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో వసతి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, 1 కోటి 50 లక్షల రూపాయలతో జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మండలంలోని సోమనపల్లి గ్రామంలో 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, కోటపల్లి మండలంలో సైతం షెడ్యూల్ కులముల వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మందమర్రి ప్రాంతంలోని భూములలో సింగరేణి సంస్థ సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రామకృష్ణాపూర్ సమీప ప్రాంతాల ప్రజల కోసం మందమర్రి మండల కేంద్రంలో 50 పడకలతో ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఆర్కె ఓసి లో నూతన గని ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, మండల కేంద్రంలోని సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో జర్మనీ భాష నేర్పించి విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 70 కోట్ల రూపాయలతో పుష్కర ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహశీల్దార్ తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, విద్యా బోధన, పరిసరాలను పరిశీలించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట







## భారత్ గెలుపు జోరు

సమర్‌కండ్: చెస్ ఒలింపియాడ్‌లో భారత జట్ల జోరు కొనసాగుతోంది. ఆరో రౌండ్‌లో ఓడిన పురుషుల జట్టు వెంటనే గెలుపు బాట పట్టింది. బుధవారం జరిగిన ఏడో రౌండ్‌లో భారత్ 2.5-1.5 తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. అర్జున్ గేమ్ డ్రా అయి నిహాల్ ఓడినా.. గుకేశ్, ప్రజ్ఞానంద తమ గేముల్లో గెలిచి జట్టుకు విజయం అందించారు. కోనేరు హంపి నేతృత్వంలోని అమ్మాయిల జట్టు 3.5-0.5 తేడాతో జర్మనీని చిత్తు చేసింది.

## మన బంగారం

**పసిడి కాంతులు పంచిన మహిళల క్రికెట్ జట్టు**

**ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం**

**బ్యాడ్మింటన్, వుషూలో పతకాలు ఖాయం**

**టీటీ జట్ల నిష్క్రమణ**

హర్మన్‌ప్రీత్ కౌర్ సేన సత్తాచాటడంతో ఆసియా క్రీడల తాజా ఎడిషన్‌లో భారత్ స్వర్ణ కాంక్ష తీరింది. తొలి రెండ్రోజుల పాటు షూటర్లు రజత మెరుపులు మెరిపించగా.. ఒకరిద్దరు పసిడికి చేరువగా వచ్చినా దక్కని బంగారం.. అమ్మాయిల ఆటకు ఫిదా అయి వారి చెంతకు చేరింది. రెండు రోజులూ పతక గురి పెట్టిన షూటర్లకు మూడో రోజు నిరాశే ఎదురైంది. వుషూతో పాటు బ్యాడ్మింటన్‌లో అబ్బాయిల జట్టు సెమీస్ చేరి పతకం ఖాయం చేసుకోగా అమ్మాయిలు క్వార్టర్స్‌లోనే నిష్క్రమించారు. హాకీలో భారత జైత్రయాత్ర కొనసాగుతుండగా టేబుల్ టెన్నిస్ జట్ల కథ క్వార్టర్స్‌లోనే ముగిసింది.



## మీరాబాయి చానుకు రజతం

**ఆసియాడ్ వెయిట్‌లిఫ్టింగ్‌లో 28 ఏండ్ల నిరీక్షణకు తెర**

**ఐదో రోజు భారత్‌కు 5 పతకాలు**

మణిపూర్ మణిదీపం మీరాబాయి చాను మళ్లీ మ్యాజిక్ చేసింది. ఆసియా క్రీడల వెయిట్‌లిఫ్టింగ్‌లో 28 ఏండ్ల పతక నిరీక్షణకు తెరదించుతూ చాను చారిత్రక రజతంతో మెరిసింది. షూటింగ్‌లో స్కీట్ జట్లు, బ్యాడ్మింటన్‌లో పురుషుల జట్టు, సాఫ్ట్ టెన్నిస్‌లో జై మీనా కాంస్య పతకాలు గెలిచారు. వుషులో రోషిబినా దేవి ఫైనల్ చేరి స్వర్ణ ఆశలు సజీవంగా నిలిపినా.. భారీ అంచనాలున్న స్టార్ షూటర్లు మను భాకర్, ఇషా సింగ్ తీవ్రంగా నిరాశపరిచారు.నగోయా (జపాన్): భారత స్టార్ లిఫ్టర్, ఒలింపిక్ మెడలిస్ట్ మీరాబాయి చాను మరో అరుదైన ఘనత సాధించింది. తన కెరీర్‌లో లోటుగా ఉన్న ఆసియా క్రీడల పతకం అందుకుంది. మెగా గేమ్స్‌లో భారత్‌కు 28 ఏండ్లుగా అందని ద్రాక్షగా ఉన్న వెయిట్ లిఫ్టింగ్ మెడల్‌ను 'ఎత్తు'కొచ్చింది. 2014 నుంచి ఈ మెగా క్రీడల్లో పతక బోణీ కొట్టాలని ఎదురుచూస్తున్న మీరాబాయి 12 ఏండ్ల పోరాటం తర్వాత ఎట్టకేలకు తన కల నెరవేర్చుకుంది. బుధవారం జరిగిన మహిళల 49 కేజీల కేటగిరీలో మీరా మొత్తం 198 కేజీలు ఎత్తి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించింది.1998లో కరణం మల్లేశ్వరి సాధించిన రజతం తర్వాత ఆసియాడ్ లిఫ్టింగ్‌లో భారత్‌కు తొలి పతకం ఇదే కావడం విశేషం. 'ఈ పతకంతో కల నిజమైంది. నా జీవితం పరిపూర్ణమైంది' అని విజయం అనంతరం మీరాబాయి సంతోషం వ్యక్తం చేసింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## ఘనంగా ప్రారంభమైన "ఆదివారం" చిత్రం

జెఎస్ఆర్ క్రియేషన్స్ 999 బ్యానర్ పై సుబ్రమణ్యం చిగురుపాటి రచన దర్శకత్వంలో జెఎస్ రాజా రెడ్డి నిర్మాతగా ప్రారంభమైన చిత్రం ఆదివారం. ఈ చిత్రానికి సాకేత్ సినిమాటోగ్రఫీ బాధ్యతను చేపట్టగా ఎస్ఎస్ వెంకటేష్ సంగీతం అందిస్తున్నారు. దువ్వరపు వెంకటేష్ ఎడిటర్ గా పని చేయనున్న ఈ చిత్రంలో రఘు తేజ, సునీల్, తార, ఝాన్సీ ప్రముఖ పాత్రలు పోషిస్తుండగా విలాస్, అశోక్, సయ్యద్ మెహబూబ్ భాషా తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. హైదరాబాద్ లోని ఫిలిం ఛాంబర్ లో పూజా కార్యక్రమాలతో ఈ చిత్ర ప్రారంభం కాగా ప్రముఖ సినీ నిర్మాత కెఎస్ రామారావు గారు, రామ సత్యనారాయణ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సినిమాకు స్క్రిప్ట్ నిర్మాత జెఎస్ రాజారెడ్డి గారు దర్శకుడు సుబ్రమణ్యం గారికి అందచేయగా కెఎస్ రామారావు గారు క్లాప్ కొట్టారు, రామ సత్యనారాయణ గారు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా రామ సత్యనారాయణ మాట్లాడుతూ... "దర్శకుడు నాకు ఎంతోకాలం నుండి పరిచయం ఉంది. గతంలో కూడా కొన్ని సినిమాలు చేశాడు. కంటెంట్ ఉంటే చిన్న సినిమాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తారు. ఈ చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్. నెల్లూరు నుండి వచ్చిన ఈ దర్శకునికి, అలాగే కొత్త నటీనటులకు మంచి విజయం రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాకు నా పూర్తి సహకారం ఉంటుంది. ఈ సినిమా ప్రారంభానికి వచ్చి ఆశీర్వాదాలు ఇచ్చిన కెఎస్ రామారావు గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా దర్శకుడు జాగ్రత్తగా పూర్తి చేయాలని, మంచి పబ్లిసిటీ చేసి ప్రేక్షకులకి తీసుకుని వెళ్లాలని కోరుకుంటున్నాను. చిత్ర బృందం అందరికీ మరోసారి ఆల్ ది బెస్ట్" అన్నారు.

దర్శకుడు సుబ్రమణ్యం చిగురుపాటి మాట్లాడుతూ... "మా చిత్ర ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులు కెఎస్ రామారావు గారికి, రామ సత్యనారాయణ గారికి, మీడియా వారికి థాంక్స్. మాకు సపోర్ట్ ఇచ్చిన నిర్మాతకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా సినిమాకు అందరూ సపోర్ట్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఒక దర్శకునికి ఎటువంటి సపోర్ట్ ఇవ్వాలో అలా సపోర్ట్ చేశారు" అన్నారు.

జెఎస్ రాజారెడ్డి మాట్లాడుతూ... "నాకు సినిమా అంటే కొత్త కాదు. గతంలో రచనారంగంలో, ఆర్టిస్ట్ గా సినిమాలో చేశాను. గతంలో ఎన్ని హారర్ సినిమాలు వచ్చినప్పటికీ ఈ సినిమా పూర్తిగా కొత్తగా ఉంటుంది. ఈ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకుని వెళ్ళి, సినిమాను మంచి విజయం చేసే ప్రయత్నం చేస్తాము. ప్రేక్షకులు సినిమాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు తేజ మాట్లాడుతూ... "నన్ను గుర్తించి నాకు ఈ సినిమాలో నటించేందుకు అవకాశం ఇచ్చిన దర్శకునికి థాంక్స్. ఈ సినిమా చాలా కొత్తగా ఉండబోతుంది. సినిమా కోసం దర్శక నిర్మాతలు చాలా కష్టపడి ప్యాషన్ తో ఈ సినిమాను చేస్తున్నారు. నా తోటి నటీనటులకు ఆల్ ది బెస్ట్" అన్నారు.

నటి తారా మాట్లాడుతూ... "నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. సినిమాలో నా బెస్ట్ ఇస్తాను. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ మరోసారి థాంక్స్" అన్నారు.

నటుడు సునీల్ మాట్లాడుతూ... "నాకు అవకాశం ఇచ్చినందుకు దర్శక నిర్మాతలకు థాంక్స్. నాకు సినిమా అంటే పిచ్చి. సినిమాలో నా బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇస్తాను. అందరూ ఆదరించవలసిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.

## అనిల్ రావిపూడి క్లాప్ తో 'పెద్దగట్టు జాతర' మూవీ ప్రారంభం

ఆర్‌కే రెడ్డి ఫిల్మ్స్ ప్రొడక్షన్ నెం.1గా తెరకెక్కనున్న కొత్త చిత్రం 'పెద్దగట్టు జాతర' గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఈ చిత్రంతో విరాన్ష్ హీరోగా డెబ్యూ చేస్తున్నారు. ఎ. రామ కృష్ణ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయ్ కుమార్. సి.హెచ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు చిత్రం బృందం ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించింది. ముహూర్తపు సన్నివేశానికి హిట్ మెషీన్ అనిల్ రావిపూడి క్లాప్ కొట్టి సినిమా టైటిల్‌ను రివీల్ చేశారు. శివలెంక కృష్ణ ప్రసాద్ స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందించారు. దేవి శ్రీ గురూజీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

పలువురు సినీ ప్రముఖులు, యూనిట్ సభ్యులు ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ చిత్రంలో దేవి ప్రసాద్, మీనా కుమారి, సత్యకృష్ణ, సురేఖా వాణి, అజయ్ ఘోష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి నాగార్జున డీఓపీ, గిరీష్ దేవాంగ్ ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

నటీనటులు: విరాన్ష్, దేవి ప్రసాద్, మీనా కుమారి, సత్యకృష్ణ, సురేఖా వాణి, ప్రభాకర్ (బాహుబలి), ధన్‌రాజ్, తాగుబోతు రమేష్, అజయ్ ఘోష్, నాగమహేష్, బలగం రమేష్, లౌక్య

## "రణబాలి" మూవీ నుంచి 'ఏందయ్య సామీ' లిరికల్ సాంగ్

విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా "రణబాలి" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్రం నుంచి 'ఏందయ్య సామీ..' ఫుల్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ..ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు. "రణబాలి"లో విజయ్, రశ్మిక పెళ్లి వేడుక సందర్భంగా 'ఏందయ్య సామీ..' పాట చిత్రీకరించారు. 19వ శతాబ్దంలో పెళ్లి సందడి ఎంత సంప్రదాయంగా ఉండేదో 'ఏందయ్య సామీ..' పాటలో అందంగా రూపొందించారు. ఈ పాటను అజయ్ అతుల్ మెలొడియస్ గా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి అద్భుతమైన లిరిక్స్ అందించగా, శ్వేతా మోహన్, అజయ్ గోగవలే మధురంగా పాడారు. 'ఏందయ్య సామీ..' పాట ఎలా ఉందో చూస్తే - 'ఏందయ్యా సామీ ఇట్ట గాస్తాందీ వెన్నెల, ఊపేస్తా ఉంది సిత్తరాలా ఉయ్యాలా, వీచే గాలికి అత్తరద్దిందెవ్వరు, మారే ఝాముకి మందుపెట్టిందెవ్వరు,






# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

## బాధితులకు పరిహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలి: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి పోలీసు, రెవెన్యూ, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి సంక్షేమ శాఖలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, రోస్టర్ పాయింట్ల అమలు, బ్యాక్‌లాగ్ ఖాళీలు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని, అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కేసుల పరిష్కారంపై కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అట్రాసిటీ కేసుల దర్యాప్తు, విచారణలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. సిద్దిపేటలో మొబైల్ కోర్టు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణకు సూచించారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి కోటా మేరకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వారికి విస్తృత



అవగాహన కల్పించాలని సూచించారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలకు అధికారులు, ప్రజలు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలని, ఇతర అవసరాలకు మళ్లించరాదని చైర్మన్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలులో అధికారులు జాప్యం లేదా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు.జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, యూనిఫామ్స్, పుస్తకాలు, మౌలిక వసతులు, స్కాలర్‌షిప్‌లు, వసతి గృహాల మరమ్మతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న రైతు భరోసా, రైతు బీమా, పారిశుద్ధ్య కార్మికులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా తీశారు.అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను శాఖల వారీగా అడిగి తెలుసుకున్న చైర్మన్, బ్యాక్‌లాగ్ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు.ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలను పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. జిల్లాలో శాశ్వత అంగన్‌వాడీ భవనాలు లేని కేంద్రాలకు స్థలాలను గుర్తించి, భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, భూ సేకరణలో అసైన్డ్ భూములు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా పరిధిలో పరిష్కరించగలిగిన సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని, కమిషన్ చైర్మన్ సూచనలు, సలహాలను అమలు చేస్తామని తెలిపారు.జిల్లాలో అట్రాసిటీ కేసుల్లో 109 మంది బాధితులకు జనవరి 2026 నుంచి ఆగస్టు 31 వరకు రూ.1.70 కోట్ల పరిహారం అందించామని తెలిపారు. వీరిలో 88 మంది ఎస్సీలు, 21 మంది ఎస్టీలు ఉన్నారని వివరించారు. మరో 119 పెండింగ్ అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహారం చెల్లించేందుకు అవసరమైన రూ.1.82 కోట్ల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను కమిషన్ చైర్మన్‌కు వివరించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోపు చార్జిషీట్లు దాఖలు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఎస్సీ, ఎస్టీల నుంచి వివిధ సమస్యలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య వినతులను స్వీకరించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,రాంబాబు నాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరో వార్డులో ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

**నల్లగొండ : అక్షర కలం**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నల్లగొండ పట్టణంలోని కురోళ్ళ బావి, శాంతినగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో కాలనీలోని మహిళలు పెద్ద ఎత్తున హాజరై గణేష్ మహారాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గణనాథుని శోభాయాత్రలో కాలనీ మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. కోలాటాలు భజనలతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కాలనీవాసులతోపాటు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**తెలంగాణ ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోల శ్రీధర్ గౌడ్**



**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్23:**

తెలంగాణ ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కోల శ్రీధర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.రాష్ట్ర స్థాయిలో ఫోరం బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఫోరం నాయకులుఆకాంక్షించారు.నియామక పత్రాన్ని అందుకున్న అనంతరం కోల శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీల ఉప సర్పంచులను సమన్వయం చేసుకుని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామపంచాయతీల పరిపాలనలో ఉప సర్పంచులకు ఉన్న బాధ్యతలు, ప్రాధాన్యతపై అవగాహన కల్పించడంతో పాటు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత వేదికలపై ప్రస్తావిస్తానని తెలిపారు. ఉప సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను మండల, జిల్లా స్థాయిలో సేకరించి వాటిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులతో కలిసి ఉప సర్పంచులు సమన్వయంతో పనిచేసేలా ప్రోత్సహిస్తానన్నారు. ఫోరం లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్రంలోని ఉప సర్పంచులు, ఫోరం నాయకుల సహకారం తీసుకుంటానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించి ఉప సర్పంచ్‌లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్‌తో పాటు ఫోరం నాయకులు, రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌లకు శ్రీధర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన నియామకం పట్ల పలువురు నాయకులు, ఉప సర్పంచులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## నల్గొండలో జర్నలిస్టులకు ఏఐ వర్క్‌షాప్

**అక్షరకలం నల్గొండ**

అక్టోబర్ 3 న నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో నల్గొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా పై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్ షాప్ కు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియాలో నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్లు హాజరుకానున్నారని, ఉదయం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాయంత్రం సోషల్ మీడియా పై వర్క్ షాప్ ఉంటుందని ఆయన తెలిపారు. నల్గొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు నల్గొండ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటన

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నేడు రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు నల్గొండ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారి పర్యటనలో భాగంగా ఉదయం 10 గంటలకు కొండమల్లేపల్లి మండలం, దంజిలాల్ తండా లో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తారని, ఉదయం 10.30 గంటలకు పిల్యా తాండ, 11 గంటలకు గుడి తండాను సందర్శిస్తారని, మధ్యాహ్నం 12:30 గంటలకు దేవరకొండలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తారని, మధ్యాహ్నం 1 గంటకు కనగల్ మండలం రేగట్టే గ్రామానికి చేరుకొని, భోజనానంతరం మధ్యాహ్నం 3 గంటలకు నల్గొండ జిల్లా నుండి తిరిగి వెళ్తారని ఆయన తెలిపారు.

## కొండగట్టు గుట్టపై ప్రమాదకరంగా శిథిలావస్థ గది: వెంటనే తొలగించాలని డిమాండ్.



అక్షరకలం/మల్యాల : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తుల భద్రతకు తీవ్ర విఘాతం కలిగించేలా ఒక శిథిల గది ఉందని, దాన్ని వెంటనే తొలగించాలని బీజేపీ నాయకుడు పొనగంటి రమేష్ డిమాండ్ చేశారు.గుట్టపై బండ్ల పూజ నిర్వహించే ప్రదేశం పక్కనే ఉన్న ఒక గది పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని ఆయన పేర్కొన్నారు. ఆ గది ఏ క్షణంలోనైనా కూలిపోయే ప్రమాదం ఉందని, దానివల్ల పూజల కోసం వచ్చే భక్తుల ప్రాణాలకు తీవ్ర ముప్పు పొంచి ఉందన ఆందోళన వ్యక్తం చేశారు.అంతేకాకుండా, ఆ గది కూలిపోతే దానికి అత్యంత సమీపంలో ఉన్న కీలకమైన పైప్‌లైన్ కూడా పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు స్వామివారి దర్శనానికి, బండ్ల పూజల కోసం ఇక్కడికి వస్తుంటారు. అధికారులు వెంటనే స్పందించి ఈ స్థలాన్ని పరిశీలించాలి. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదకరంగా ఉన్న శిథిల గదిని వీలైనంత త్వరగా తొలగించి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి" అని ఆలయ అధికారులను కోరారు.

## ముత్యంపేటలో ఘనంగా 9వ 'పోషణ్ మా' ఉత్సవాలు

**అక్షరకలం/మల్యాల :**



ముత్యంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 9వ 'పోషణ్ మా' కార్యక్రమంలో భాగంగా "మన అంగన్వాడీ – మనందరి బాధ్యత" అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దారం ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి అదేపు భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు సమతుల్య పోషకాహారం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఆహారంలో ఎక్కువగా ఆకుకూరలు చేర్చుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని స్పష్టం చేశారు. చిన్న పిల్లలకు నిర్ణీత వ్యవధిలో టీకాలు వేయించాలని, శుద్ధి చేసిన మంచి నీటిని మాత్రమే తాగుతూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు.తల్లులకు పోషకాహార అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలైన నలుగురు తల్లులకు అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఐదుగురు చిన్నారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆప్యాయంగా అన్నప్రాశన చేయించారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం పోషకాహార సూత్రాలు పాటిస్తామని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యంరెడ్డి, సిడిపిఓ వీరలక్ష్మి, పోషణ్ అభియాన్ జిల్లా కో–ఆర్డినేటర్ మధు, సూపర్ వైజర్ శారద, పంచాయతీ సెక్రటరీ, వార్డు సభ్యులు,ఎఎన్ఎమ్, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు శోభ,గంగా, శారద,మమత, బాలింతలు పాల్గొన్నారు.

## చావు బతుకుల మధ్య కొట్టుమిట్టడుతున్నసిగ్నేత

**చిన్నారి ప్రాణాల కోసం సహాయం చేయండి..**

**ప్రభుత్వం ఆదుకోవాలి..**

**తల్లిదండ్రులు ,గ్రామస్తులు..**

**తుంగతుర్తి సెప్టెంబర్ 24**



తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి చెందిన కుంచం కళ్యాణ్ కుమార్తె సిగ్నేత ఇటీవల గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పాపకు చెవి మరియు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కోసం హైదరాబాద్ రెయిన్బో హాస్పిటల్ లో ఎల్బీనగర్లో చికిత్స పొందుతుంది. ప్రస్తుతం కోమాలో చావు బతుకుల మధ్య కొట్టు మిట్టడుతుంది. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతుంది.చదువులో ఎంతో చురూకైనా నిరుపేద వడ్డెర కులానికి చెందిన ఈ బాలిక. వారి తల్లిదండ్రులు రోజువారి కూలీలు చేసుకుంటూ జీవనం గడిపేవారు. వారు అప్పు తెచ్చి ఐదు లక్షలు హాస్పిటల్లో కట్టారు. ఇంకా మెరుగైన వైద్యం కోసం 15 లక్షలు అవసరం అవుతాయని వైద్యులు తెలిపారు. వారి తల్లిదండ్రులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం తరఫున చిన్నారునీ ఆర్థిక సాయం అందజేసి కాపాడాలని తల్లిదండ్రులు, బంధువులు ,గ్రామస్తులు కోరుతున్నారు. మొబైల్ నెంబర్ 9652513166 ఫోన్ పే మరియుగూగుల్ పే కి ఆర్థిక సాయం చేయండి.

## ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి: --- జిల్లా కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట, సెప్టెంబర్,25, అక్షర కలం:**

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మొదటి రోజు నుంచే పకడ్బందీగా నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సేకరణ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేటులోని వీడియో సమావేశాల హాలులో వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ధాన్యం సేకరణపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గత సీజన్‌లో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అమలు చేస్తున్న నూతన నియమ నిబంధనలు, విధానాలను పూర్తిగా అమలు చేయాలని సూచించారు. ఉపగ్రహ స్థాన నిర్ధారణ వ్యవస్థ, కూలీల వివరాల నమోదు, ఆన్‌లైన్ వ్యవసాయ డేటా ఏకీకరణ వంటి విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. సేకరణ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను ముందుగానే గుర్తించాలని, మండలాల్లో ప్రభుత్వ స్థలాలతో పాటు సుమారు 15 ఎకరాల స్థలాన్ని భవిష్యత్ అవసరాల కోసం గుర్తించాలని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల పరిధిలో అనువైన స్థలాలను గుర్తించి అదనపు సేకరణ కేంద్రాలు, గోదాముల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రస్తుత సీజన్‌లో సాధ్యం కాకపోయినా వచ్చే సీజన్‌కు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. సేకరణ కేంద్రాలను ప్రారంభించే ముందే స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు, మార్కెటింగ్ శాఖ, సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుని సిబ్బంది, కూలీలు, పరికరాలు, ఇతర సామగ్రిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గోదాములను గుర్తించి వాటి నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించాలని, అవసరమైతే కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లోని గోదాములను కూడా పరిశీలించి ధాన్యం తరలింపునకు అనుకూలతను అంచనా వేయాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పారదర్శకంగా, సకాలంలో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, శిక్షణా కలెక్టర్ ఫణి కుమార్, పౌర సరఫరాల విభాగం జిల్లా మేనేజర్ సైదులు, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# దేవరకొండ ఖిల్లాకు మహర్దశ

**--రూ.75 లక్షలు మంజూరు.. రూ.5 కోట్లతో ఖిల్లా గుట్ట అభివృద్ధి**

**--పర్యాటక శాఖ మంత్రి జూపల్లితో శంకుస్థాపన**

**-- ఎమ్మెల్యే బాలు నాయక్**

**--రోప్‌వే ఏర్పాటుపై ఆలోచన.. ఇండోర్ స్టేడియం పూర్తికి ప్రాధాన్యం**

అక్షరకలం దేవరకొండ





దేవరకొండ ఖిల్లా, ఖిల్లా గుట్టలను పర్యాటకంగా సమగ్రంగా అభివృద్ధి చేసి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఖిల్లా అభివృద్ధి పనులకు ఇప్పటికే రూ.75 లక్షలు మంజూరయ్యాయని, రూ.5 కోట్లతో గుట్ట సమగ్ర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. త్వరలోనే పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును దేవరకొండకు ఆహ్వానించి ఈ పనులకు శంకుస్థాపన చేయించనున్నట్లు చెప్పారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ మున్సిపల్ (ఖిల్లా) పార్క్‌లో బుధవారం 'యువ టూరిజం క్లబ్' జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ఆర్టీసీ బస్సులపై దేవరకొండ ఖిల్లా, పూర్ణకుంభం ముద్రలు ఉండేవని, ఈ ప్రాంత చారిత్రక వైభవాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఖిల్లాపైకి పర్యాటకులను ఆకర్షించేందుకు రోప్‌వే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని, దీనివల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు స్పోర్ట్స్ అకాడమీ ప్రాతిపదికన ఇండోర్ స్టేడియం పనులను త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆసియా స్థాయిలో స్వర్ణ పతకం సాధించిన డిండికి చెందిన నారిమళ్ల ప్రవలికను ఈ సందర్భంగా అభినందించారు. స్థానిక ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా పాతబజారులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మిస్తామని, కొండమల్లేపల్లిలో నూతనంగా మంజూరైన మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, నాయకులు ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, మహమ్మద్ రైస్, మారుపాకుల సురేష్ గౌడ్, లోకసాని శ్రీధర్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ, పర్యాటక, విద్యాశాఖ అధికారులు, యువ టూరిజం క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్ట్ తీర్పు రాష్ట్ర పభు త్వానికి చెంప పెట్టు....

**మండల పార్టీ అధ్యక్షులుతాటికొండ సీతయ్య**

**తుంగతుర్తి సెప్టెంబర్ 24 (అక్షర కలం)**



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేయడాన్ని స్వాగతిస్తున్నామని న్యాయ వ్యవస్థనే కించ పరచే విధంగా తీర్పు ఇచ్చిన స్పీకర్ కు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్యఅన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. భవిష్యత్ లో ఇంకెవ్వరు కూడ ఒకపార్టీలో గెలిచి మరొక పార్టీకి మారడానికి భయపడే పరిస్థితి సుప్రీం కోర్ట్ తీర్పువల్ల ఏర్పడిందని అన్నారు.. త్వరలో ఖైరతాబాద్ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతాయని అన్నారు.పార్టీ మారిన మిగతా ఎనిమిది మంది ఎమ్మెల్యేల లు అనర్హత పై కూడ ఇదే తీర్పు వస్తుందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పుకో అభినందనీయమని అన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య గణపతి లడ్డూ వేలం.. రూ.1,25,116 పలికిన పాట

అక్షరకలం దేవరకొండ



తాటికోల్ గ్రామంలోని శివాలయం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాట భక్తుల ఉత్సాహం మధ్య కోలాహలంగా సాగింది. గురువారం నిర్వహించిన ఈ పాటలో గ్రామానికి చెందిన జూలూరు కోటేష్ (తండ్రి వాసుదేవులు) అత్యధికంగా రూ.1,25,116 పలికి లడ్డూను దక్కించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులు వేలం పాట చేపట్టారు. పలువురు భక్తులు పోటీపడగా.. చివరికి కోటేష్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు. వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి, ఉత్సవాల నిర్వహణకు వినియోగిస్తామని శివాలయ దేవస్థానం కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎరుకలి వెంకటేష్, బొడ్డు అంజిలతో పాటు ప్రతినిధులు ప్రవీణ్, సతీష్, అనిల్, గణేష్, చింటు తెలిపారు. వేలం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జైకారాలతో మార్మోగింది.

## డిండిలో ఎస్ జీ ఎస్ క్రీడా పోటీలు ప్రారంభం

**--క్రీడలకు రేవంత్ ప్రభుత్వం పెద్దపీట**

**-- ఎమ్మెల్యే బాలు నాయక్**



అక్షరకలం దేవరకొండ

విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే విద్యార్థుల్లో సంపూర్ణ వికాసం సాధ్యమవుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. డిండి జెడ్పీహెచ్ఎస్ మైదానంలో గురువారం నిర్వహించిన 70వ దేవరకొండ నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక క్రీడా పాలసీని తెచ్చిందని, 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'తో పాటు మైదానాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. చైనాలో జరిగిన ఆసియా అండర్-23 అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన డిండి క్రీడాకారిణి నారిమళ్ల ప్రవల్లికను ఆయన అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, ముత్యాల శశిధర్ రెడ్డి, నల్లగంతుల రవి, హనుమంతు వెంకటేష్ గౌడ్, మారుపాకుల సురేష్ గౌడ్, కిన్నెర హరికృష్ణ, విద్యాశాఖ అధికారులు, ఎస్ జీ ఎఫ్ నిర్వాహకులు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నంపట్ల గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం

అక్షరకలం బిబినగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని అన్నంపట్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో 9వ జాతీయ పోషణ మాసం మన అంగన్వాడి -మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ రావుల రాజు గారు మాట్లాడుతూ చిన్నారులు , గర్భిణులకు, బాలింతలకు, పౌష్టిక ఆహారాన్ని అందించడంతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఉమగారు మాట్లాడుతో అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మరియు గర్భవతిగా ఉన్నప్పుడు మంచి పౌష్టికాహారం సమపాలల్లో తీసుకోవలని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న ఆహారాన్ని ఆసుకోవాలని ఆకు కూరలు, గుడ్లు, పాలు, పండ్లు తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే గర్భవతులు, బాలింతలు, పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేసు కోవాలని వివరించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రావుల రాజు. ఉప సర్పంచ్ కసగోచి నవనీతా , వార్డ్ మెంబర్స్, అంగన్వాడి టీచర్ ధనమ్మ ఆమా తల్లులు పెద్దలు పాల్గొన్నారు.



## ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా భువనగిరి లో సదస్సు

అక్షరకలం బిబినగర్



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హోమియోపతి ఆసుపత్రిలో "ఆయుష్" ఆధ్వర్యంలో 11 వ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యశాస్త్రం అతి పురాతనమైన చికిత్సా విధానమని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అల్లోపతీ, హోమియోపతి మరియు ఆయుర్వేద వైద్య విధానంలో రోగులను పరీక్షించి చికిత్స చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆహార నియమాలు పాటించి , నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోగలరని ఆయన అన్నారు. ఆయుష్ జిల్లా ఇంఛార్జి డాక్టర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సు, వైద్య శిబిరంలో జిల్లా ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ చక్రధర్, జిల్లా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దుర్గా ప్రకాష్, సామాజిక కార్యకర్తలు మాటూరి బాలేశ్వర్, జంపాల అంజయ్య, హోమియోపతి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భారతి, డాక్టర్ సంధ్య, డాక్టర్ అరుణ, ఫార్మాసిస్టు మంజుల, ఆసుపత్రి సిబ్బంది బాల లక్ష్మి, సంధ్యారాణి, అజీమ్, రమేష్, పలువురు రోగులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత సందేశాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి -- ఎఫ్‌సీఐ డీఎం సువీన్ కుమార్

అక్షరకలం నల్గొండ



స్వచ్ఛతను దైనందిన జీవితంలో భాగం చేసుకుని, విద్యార్థులు స్వచ్ఛత దూతలుగా మారాలని ఎఫ్‌సీఐ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవా--2026'లో భాగంగా గురువారం గొల్లగూడలోని డైట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 'స్వచ్ఛతా జ్ఞాన యాత్ర' నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, తడి-పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించి, వారిచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పోలె వెంకటయ్య, ఎఫ్‌సీఐ సీనియర్ అధికారులు పవన్, ఆదిమల్ల శంకర్, కాశిరెడ్డి, ధీరజ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ బ్రాంచ్ ఎన్నికలు

**-- ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ**

**-- అభ్యంతరాల ఆహ్వానం**

**-ఎన్నికల అధికారి మమత**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ జిల్లా బ్రాంచ్ నిర్వహణ కమిటీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఆహ్వానిస్తున్నట్లు ఎన్నికల అధికారి, జాయింట్ రిజిస్ట్రార్ / జిల్లా సహకార అధికారి టి. మమత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యుల సౌకర్యార్థం ముసాయిదా ఓటర్ల జాబితాను సొసైటీ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, నల్లగొండ పురపాలక సంఘ (మున్సిపల్) కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, జిల్లా సహకార అధికారి కార్యాలయం నోటీస్ బోర్డులపై ప్రదర్శించినట్లు పేర్కొన్నారు.

### జాబితా పరిశీలన, అభ్యంతరాలు...

ప్రచురించిన ముసాయిదా జాబితాలో పేర్లు, సభ్యత్వ సంఖ్య, తండ్రి/భర్త పేరు, చిరునామా తదితర వివరాలపై ఏవైనా అభ్యంతరాలు లేదా క్లెయిమ్‌లు ఉన్నట్లయితే, సంబంధిత సభ్యులు ఆధారాలతో సహా ఈనెల 26 సాయంత్రం 3.00 గంటలలోపు ఎన్నికల అధికారికి లిఖితపూర్వకంగా సమర్పించాలి. గడువు దాటిన తర్వాత వచ్చిన వినతులను పరిశీలించబోరని స్పష్టం చేశారు. అందిన అభ్యంతరాలను, క్లెయిమ్‌లను పరిశీలన నిమిత్తం రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి పంపుతారు. రాష్ట్ర సొసైటీకి నేరుగా అభ్యంతరాలు తెలియజేసేందుకు ఈనెల 28 వరకు అవకాశం ఉంటుంది. వచ్చిన వినతుల ఆధారంగా ఈనెల 30న రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అదనపు ఓటర్ల జాబితాను ప్రకటిస్తుంది. ? అక్టోబర్ 1వ తేదీన రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తుది (ఫైనల్) ఓటర్ల జాబితా అధికారికంగా విడుదల కానుంది. ?తుది ఓటర్ల జాబితా అందిన వెంటనే ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో పూర్తిస్థాయి ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయనున్నట్లు జిల్లా సహకార అధికారి టి. మమత వెల్లడించారు. కావున రెడ్ క్రాస్ సభ్యులందరూ ముసాయిదా జాబితాను పరిశీలించి, నిర్ణీత గడువులోగా తమ సవరణలను సమర్పించాలని కోరారు.



# బహుజన అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం

**అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 :**

వివిధ రంగాలలో కృషి చేసిన గ్రామీణ ప్రాంత ప్రముఖులకు దేశ రాజధాని న్యూఢిల్లీలో అందించే అవార్డులకు సిద్దిపేట జిల్లా నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర సంపత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.నవంబర్ 15న ఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ 20వ నేషనల్ కాన్ఫరెన్స్ లో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం, సేవారత్న, సాహిత్యరత్న, ఉత్తమ కౌన్సిలర్, ఉత్తమ సర్పంచ్, బెస్ట్ ఉమెన్ లీడర్షిప్ తదితర అవార్డులను అందజేయుటకు దరఖాస్తులలు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డు కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు పూలే అంబేద్కర్ సిద్ధాంతాలతో పనిచేసే ఇతర కులాల వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని, ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు, కవులు, కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా అవార్డుకు అర్హులేనని సంపత్ పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం, పూర్తి వివరాల కోసం తనను నేరుగా గానీ, 9441797207 నెంబరులో ఫోనులో గానీ సంప్రదించవచ్చునని సంపత్ పేర్కొన్నారు.



# చిన్నకోడూరు లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మృతి

భౌతికకాయనికి పార్టీ జెండా కప్పి పూల మాలతో ఘన నివాళులు

పాడే మోసి, ఆర్థిక సహాయం అందజేసినా ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూరులో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మృతి - పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్24:**

చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చొప్పదండి విద్య సాగర్ మృతి చెందటం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ అన్నారు ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబాన్నీ ఓదార్చి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనీ హామీ ఇచ్చారు. అనంతరం పాడే మోసి విద్య సాగర్ కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సందబోయిన పర్శరాం యాదవ్, అల్లీపూర్ ఉప సర్పంచ్ కొలన్ పాక శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉడుతా ప్రశాంత్,నాయకులు, ఉడుతా జయంత్, గొట్టిపర్తి చంద్, అంతగిరి చెంద్ర శేఖర్, ఓగులాపూర్ మహేష్, గుండు వెంకట్,మహమ్మద్ యూసఫ్, కోలన్ గణేష పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ -- మెదక్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు.....



**మెదక్, సెప్టెంబర్ 24(అక్షర కలం)**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మెదక్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొత్తం 23 నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల అధికారి,ఆర్డీవో రమాదేవి మెదక్ తెలిపారు. నామినేషన్ల పరిశీలన 25.09.2026 తేదీన నిర్వహించబడుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు 26.09.2026 తేదీన అవకాశం కల్పించడంతో పాటు, అదే రోజు తుది నామినేషన్ల జాబితాను ప్రచురించనున్నారు. మెదక్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ 04.10.2026 తేదీన నిర్వహించబడుతుంది. ఎన్నికల ప్రక్రియను సంబంధిత నిబంధనల ప్రకారం పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు ఎన్నికల అధికారి రమాదేవి తెలిపారు.

## క్రైస్తవ సమాజ సమస్యల పై పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో పాల్గొన్న. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,

**అక్షర కలం / భద్రాచలం**





దుమ్ముగూడెంమండలంమారాయిగూడెం గ్రామంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలోనిర్వహించినకార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు ఎమ్మెల్యే కి ఘనంగా, ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాజానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై పాస్టర్లతో ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ఆత్మీయంగా చర్చించారు. ముఖ్యంగా ప్రార్థనా మందిరాలకు సంబంధించిన సమస్యలు, క్రైస్తవ సమాజ సంక్షేమం, పాస్టర్ల సమస్యలు, విద్యా--వైద్య సదుపాయాలు, మౌలిక వసతులు,పేదకుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలు వంటి అంశాలపై చర్చ జరిగింది.అలాగే ప్రజలందరికీ సమానంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు, పాస్టర్లు మరియు క్రైస్తవ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాలమాకులలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికకు శ్రీకారం

**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్24:**

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామీణ)లో భాగంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ ) 2027--2030కు సంబంధించి పనుల గుర్తింపు, ప్రణాళిక తయారీ, ఆమోదం కోసం గ్రామసభను నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో సర్పంచ్ ఓజాల్ యాదవ్, ఉప సర్పంచ్ చంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్ మరియు అధికారులు అధికారులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని సమగ్రంగా గుర్తించి డిజిటల్ విధానంలో నమోదు చేయడం వీజీపీపీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారుల నుంచి సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, ఇంకుడు గుంతలు, పారిశుద్ధ్య సదుపాయాలు, ఇళ్లకు సంబంధించిన వివరాలను డిజిటల్ మ్యాప్‌లో పొందుపరచనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికి సంబంధించిన అవసరాలు, గ్రామంలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఇంకా కల్పించాల్సిన మౌలిక వసతుల వివరాలను ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేస్తారని వివరించారు. అదేవిధంగా వ్యవసాయ భూముల్లో ఉన్న కల్వర్టులు, చెక్‌డ్యామ్‌లు, లోతట్టు ప్రాంతాలు, నీటి ప్రవాహ మార్గాలు తదితర వివరాలను డిజిటల్ సర్వే ద్వారా గుర్తించి భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలో పొందుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామానికి ఏయే సదుపాయాలు అవసరమో ప్రజలు గ్రామపంచాయతీ ద్వారా తెలుసుకోవడంతో పాటు తమ సూచనలు, సలహాలను అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నంగునూరు మండలంలో పాలమాకుల గ్రామం నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు అధికారులు తెలిపారు. గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామ యువత, రైతులు, మహిళా సంఘాలు, ప్రజలు చురుకుగా పాల్గొని తమ అవసరాలు, సూచనలు తెలియజేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఏఈవో, టీఏలు, ఎఫ్ఏలు, మండల కార్యదర్శులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# త్వరలో మెదక్ లో మరో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్.....

**మెదక్, సెప్టెంబర్ 24( అక్షరకలం)**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్లో భాగంగా మెదక్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను త్వరలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌ను పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి లభించిన విశేష స్పందనతో మధిర, మంథని, మంచిర్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో కూడా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారు. ఈ




విజయవంతమైన కార్యక్రమాన్ని మరింత విస్తరించే చర్యల్లో భాగంగా మెదక్ లో మరో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సిద్ధం చేశారు. మెదక్ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా మెదక్, మరియు నర్సాపూర్ కన్స్టిట్యూన్సీస్ లోని దాదాపు 11 మండలాల పరిధిలో 395 ప్రభుత్వ పాఠశాలలు, 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 29,183 మంది విద్యార్థులకు ప్రతిరోజూ రుచికరమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తారు.విద్యార్థులకు సమతుల్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ( ఎన్ ఐ ఎన్ ) సహకారంతో రూపొందించిన మెనూ.

మెనూ ప్రతిరోజు ఒక వెరైటీ ఉంటుంది.

విద్యార్థులకు రోజు విడిచి రోజు పాలు కూడా అందిస్తారు. విద్యార్థులకు ఉదయం పూట పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, పాఠశాల హాజరు మెరుగుపడేలా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయనున్నారు. విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకుండా, ఆరోగ్యకరమైన అల్పాహారంతో ఉత్సాహంగా చదువుపై దృష్టి సారించేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

# భారీ వర్షాలు కురుస్తున్నందున భద్రాచలం డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఐటిడిఎ,పిఒ. బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట,

**అక్షర కలం / భద్రాచలం**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి నది నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ఈ రోజు నుంచి అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలను నివారించాలి. చెరువులు, కుంటలు, కాలువలు, వాగులు, నదులు లేదా ఇతర నీటి వనరుల వద్దకు ప్రమాదాల బారిన పడవద్దు.చేపలు పట్టడం, ఈత కొట్టడం, స్నానం చేయడం లేదా ఇతర అవసరాల కోసం నీటిలోకి దిగడం పూర్తిగా నివారించండి. పిల్లలు నీటివనరులవద్దకువెళ్లకుండా తల్లిదండ్రులుతప్పనిసరిగాజాగ్రత్తలు తీసుకోవాలి.లోతట్టు ప్రాంతాలు, కాజ్‌వేలు మరియు నీరు ప్రవహించే రహదారుల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండండి.అధికారులు జారీ చేసే సూచనలు మరియు ఆదేశాలనుతప్పనిసరిగాపాటించండి.విద్యుత్ స్తంభాలు తెగిపడిన విద్యుత్తు తీగల దూరంగా ఉండాలి. భారీ వర్షాలు ఈదురుదారుల సమయంలో చెట్ల కిందనిలబడవద్దు. ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకుసమాచారంఅందించాలి.





# చెత్త సేకరణ టెండర్ ను రద్దు చేయాలని మున్సిపల్ కమిషనర్ సందీప్కు వినతి పత్రం అందజేసిన సీపీఎం పార్టీనేతలు.

**అక్షర కలం ఇల్లెందు ప్రతినిధి:-**

రిక్షా పుల్లర్స్ టెండర్ వల్ల పట్టణ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపొద్దని చెత్త సేకరణ రిక్షా పుల్లర్స్ వేతనాలు మున్సిపాలిటీ నే చెల్లించాలని లేదంటే ప్రజా ఉద్యమం తప్పదని సిపిఎం నేతలు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు గురువారం ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం



అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు మాట్లాడుతూ స్థానిక ఇల్లందు మున్సిపాలిటీ లో నూతన పాలక వర్గం వచ్చిన నాటినుండి పట్టణం లోని కూరగాయల వ్యాపారులపై జులుం చేస్తూ ప్రజా విమర్శలకు పాలక వర్గం,అధికారగణంగురి అవుతున్నదని తెలిపారు. లాభాపేక్ష తో గతం నుండి 24వార్డులకు 24టాటా మ్యాజిక్ ల ద్వారా వార్డులలో రిక్షా కార్మికులను ఏర్పాటు చేసి చెత్తను సేకరించేవారు.గత వారంలో చెత్త సేకరణ వాహనాలకు,రిక్షా కార్మికుల నిర్వహణ కొరకు శ్రీ లక్ష్మి జ్యోతి ఎంటర్ ప్రైజెస్ ప్రైవేటు ఏజెన్సీ కి అప్పగించారని,ఈ విషయం ముందే గ్రహించిన సీపీఎం పార్టీ నాయకత్వం పక్షం రోజుల క్రితం కమీషనర్ ని కలిసి చెత్త సేకరణ పాత పద్దతి లో కొనసాగించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. పాలక వర్గం కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ప్రయివేటు ఏజెన్సీ ద్వారా చెత్త సేకరణ చేయాలని నిర్ణయించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసినారని ఈ నిర్ణయాన్ని వెనెక్కి తీసుకోవాలని లేని పక్షంలో పట్టణ ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సీపీఎం పార్టీ నాయకత్వం కమీషనర్ సందీప్ ని కలసి వినతి పత్రాన్ని అందజేసి తమ నిరసనను వ్యక్తం చేశారు . 2012 లో నాటి పాలక వర్గం 50రూపాయల నీటి పన్ను ను 200 రూపాయల కు పెంచితే సీపీఎం పార్టీ పోరాటం చేసి పంపు ట్యాక్స్ ను 100 రూపాయలకు తగ్గించిన ఘనత సీపీఎం కు ఉన్నదని అదే స్థాయిలో మరో పోరాటానికి నాంది పలికముందే చెత్త సేకరణ, రిక్షా కార్మికుల ప్రైవేటు ఏజెన్సీ ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ నబీ, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, షేక్ ఖాదర్ లు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలు శ్రీవల్లకి రూ.10 వేల ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్ దండు సారయ్య.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**



పేద కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య పట్టణంలోని జేకే కాలనీలో నివాసం ఉంటున్న శ్రీవల్లి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమెకు క్యాన్సర్ మూడో దశలో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.

ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న శ్రీవల్లి కుటుంబానికి క్యాన్సర్ చికిత్స మరింత భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య మానవతా దృక్పథంతో స్పందించి, తన వంతు సహాయంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించి సకరించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, చికిత్స కొనసాగించేందుకు అండగా ఉంటామని కౌన్సిలర్ దండు సారయ్య తెలిపారు. ఈ సందర్భంగా దండు సారయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. శ్రీవల్లి క్యాన్సర్ చికిత్సకు మరింత ఆర్థిక సహాయం అవసరముందని, దాతలు, సేవా సంస్థలు, మానవతావాదులు ముందుకు వచ్చి తమకు తోచినంత సహాయం అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. క్యాన్సర్‌తో పోరాడుతున్న శ్రీవల్లి చికిత్సకు సహాయం చేయదలచిన దాతలు స్కానర్ ద్వారా లేదా ఫోన్‌పే/గూగుల్‌పే నంబర్( 93915 22612) కు తమకు తోచిన ఆర్థిక సహాయం అందించాలని దండు సారయ్య విజ్ఞప్తి చేశారు.

# అనారోగ్యంతో చిన్నారి మృతి

గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి సరితమ్మ నివాళులు

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గద్వాల నియోజకవర్గం, జమ్మిచేడ్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమోజి గారి మనవరాలు ఈరోజు అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న శ్రీమతి సరిత తిరుపతయ్య గారు వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి, చిన్నారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. చిన్నారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955